పత్రికాప్రకటన రాజమహేంద్రవరం, 8.2.2020

మహిళల రక్షణ లక్ష్యంగా రాష్ట్రంలో తొలి దిశ పోలీస్ స్టేషన్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహనరెడ్డి శనివారం ఉదయం రాజమండ్రి నగరంలో ప్రారంభించారు. నగరంలోని జాంపేటలో అశోక థియేటర్ సమీపంలో ఏర్పాటు చేసిన దిశ పోలీస్ స్టేషన్‌ను ఆయన శిలాఫలకం ఆవిష్కరించి ప్రారంభించి, స్టేషన్‌లో నెలకొల్పిన వివిధ విభాగాలను పరిశీలించారు. ఈ పోలీస్ స్టేషన్‌లోని కౌన్సిలింగ్, ఇతర విభాగాలలో ఏర్పాటు చేసిన సేవలను రాష్ట్ర డిజిపి గౌతమ్ సవాంగ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరక్టర్ కృత్తికా శుక్లా ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మహిళలపై అత్యాచారాలు, లైంగిక దాడుల నివారణకు రాష్ట్రంలో దిశ చట్టాన్ని తెచ్చామని, ఈ చట్టం పటిష్ట అమలుకు రాష్ట్ర వ్యాప్తంగా 18 దిశ పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 13 జిల్లాలతో పాటు విశాఖపట్నం, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, తిరుపతి నగరాల్లో కూడా ఈ దిశ పోలీస్ స్టేషన్లు ఏర్పాటౌతున్నాయని, ఇందులో భాగంగా తొలి దిశ పోలీస్ స్టేషన్‌ను రాజమండ్రి నగరంలో ప్రారంభించామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రులు పిల్లి సుభాష్ చంద్రబోస్, పాముల పుష్ప శ్రీవాణి, రాష్ట్ర హోం మంత్రి మేకతోటి సుచరిత, మంత్రులు తానేటి వనిత, పినిపే విశ్వరూప్, కురసాల కన్నబాబు, ఎపిఐఐసి చైర్మన్ శ్రీమతి రోజా, పార్లమెంట్ సభ్యులు వంగాగీత, మార్గాని భరత్ రామ్, రాష్ట్ర సిఎస్ నీలం సహ్ని, దిశ పోలింగ్ స్టేషన్ల ప్రత్యేక అధికారిణి దీపికా పాటిల్, దిశ ప్రత్యేకాధికారి కృతికాశుక్లా, సిఐడి డైరక్టర్ యం.సునీల్ కుమార్, జిల్లా కలెక్టర్ యం.మురళీధరరెడ్డి, జిల్లా ఎస్పి అద్నాన్ నయీమ్ అస్మి, రాజమండ్రి అర్బన్ ఎస్పి షిమోషి బాజ్ పాయ్, యంఎల్ఏలు ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, రాపాక వరప్రసాద్, జొన్నలగడ్డ పద్మావతి, శ్రీదేవి, రాజమండ్రి సబ్ కలెక్టర్ డా.యం.మహేశ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

(డివిజనల్ పిఆర్ఓ, రాజమండ్రి వారి జారీ)